www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 2 మార్చి 2023 5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

భూ రీ సర్వే సరిహద్దు రాళ్ల ఏర్పాటులో రైతులు సహకరించాలని ఆర్‌డిఒ ఎం.ముక్కంటి కోరారు. మడికిలో రీ సర్వే హద్దురాళ్లను నిర్మించే కార్యక్రమంపై రైతులకు ఆయన తహశీల్దార్ జెడి. కిషోర్ బాబుతో కలిసి బుధవారం అవగాహన కల్పించారు. ముందుగా సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మి మౌనిక చిన్న దంపతుల ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు స్వాగతం పలికి మొక్క బహుకరించారు. అనంతరం జరుగుతున్న భూమి హద్దులను గుర్తించి సర్వే రాళ్లను ఏర్పాటును ఆర్‌డిఒ పరిశీలించారు. సరిహద్దురాళ్ళను ఏర్పాటు చేయడంలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ణయించి ఏ క్లాస్ సర్వే రాళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నేతలు ఉండ్రాజుపు చిన్న, వై.నాగేశ్వరరావు, డిటి జానకి రాఘవ, మండల సర్వేయర్ వెంకట శివ, కార్యదర్శి మోక్షాంజలి, వీఆర్వోలు సూర్య ప్రకాష్, జ్యోతి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపు ఆలస్యం

సాంకేతిక లోపంతో నిలిచిన కాంపేటర్లు

స్థానికులు, ప్రయాణికులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-మండపేట

సాంకేతిక లోపంతో నిలిచిన కాంపేటర్లు నిలిచిన కారణంగా పట్టణంలో చెత్త తరలింపు ఆలస్యమవుతోంది. ఈ కారణంగా పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

పట్టణంలోని 30 వార్డుల్లోని ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు రెండు కాంపేటర్లు, మూడు ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులు వినియోగిస్తున్నారు. కాంపేటర్ల కోసం పట్టణంలోని ప్రధాన కూడళ్లైన ఏడిద రోడ్డు, రాజారత్న, రైతు బజార్, సత్యశ్రీ థియేటర్, వాటర్‌ట్యాంకు మరికొన్ని చోట్ల పెద్ద డంబల్స్‌ను ఏర్పాటు చేశారు. కాంపేటర్లు వెళ్లని ప్రదేశాలకు ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరిస్తుంటారు. సుమారు 21.65 కిలోమీటర్ల పరిధిలో ఉన్న మండపేట పట్టణంలో 20,240 ఇళ్ల నుంచి సుమారుగా రోజుకు సుమారుగా 26 టన్నుల చెత్తను పారిశుధ్య కార్మికులు సేకరిస్తుంటారు. 38 మంది శాశ్వత, 87 మంది కాంట్రాక్ కార్మికులు పారిశుధ్య పనులు చేస్తుంటారు. ప్రతి రోజు కార్మికులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్తను డంబల్స్‌లోను డంబల్స్ లేనిచోట రోడ్డు మీదా గుట్టగా పోస్తారు. ఈ చెత్తను కాంపేటర్ లేదా ట్రాక్టర్లు తీసుకెళతాయి. గత కొన్ని నెలల నుంచి పెద్ద కాంపేటర్ మరమ్మతులకు గురికాగా ఇటీవల చిన్న కాంపేటర్ కూడా మర్మమ్మతులకు గురికావడంతో నాలుగు ట్రాక్టర్లతో స్థానిక డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు చేస్తున్నారు. దీంతో కొన్ని ప్రదేశాల్లో గంటల తరబడి, మరికొన్ని ప్రదేశాల్లో రోజుల తరబడి చెత్తను తరలించకపోవడంతో కుక్కలు, ఇతర జంతువులు చల్లాచెదరుగా చేస్తున్నాయని ప్రజలు అంటున్నారు. చెత్త నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో క్రిమికీటకాలు, దోమలు ఎక్కువవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంపేటర్ పాడవడంతో కార్మికులకు పని భారం పెరిగింది. సుమారు మూడు ట్రాక్టర్లు మోసుకెళ్లే చెత్తను ఒక కాంపేటర్ తీసుకెళ్లేది. చెత్తను పైకి ఎత్తి ట్రాక్టర్‌లో వేయవలసిన అవసరం లేకుండానే కాంపేటర్ డంబల్స్‌లోని చెత్త వేసుకొనేది. ఇప్పుడు కాంపేటర్ పాడవడంతో అవస్థలు తప్పడం లేదని పలువురు కార్మికులు వాపోతున్నారు. నానాటికీ పట్టణ పరిధి విస్తరిస్తున్న నేపథ్యంలో డంపింగ్ యార్డు స్థలం సమస్య తదితర కారణాల నేపథ్యంలో డంపింగ్ యార్డులో చెత్త దిగుమతి కత్తిమీద సాములా మారిందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా స్థల సమస్య పరిష్కరించేలా, కాంపేటర్ల మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మరమ్మతులకు గురై పెద్ద కాంపేటర్

చెత్తను కంపోస్ట్ యార్డుకు తరలిస్తున్నాం

ఈ విషయంపై ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్యను వివరణ కోరగా కాంపేటర్లు పాడవడంతో అదనంగా ట్రాక్టర్ల ద్వారా చెత్తను కంపోస్టు యార్డుకు తరలిస్తున్నాం. కాంపేటర్ల మరమ్మతులు చేపడుతున్నామన్నారు.



సత్యశ్రీ రోడ్డులో డంబుల్స్ చెంతనే పోసిన చెత్త



కింద పోసిన చెత్తను ట్రాక్టర్‌లోకి వేస్తున్న కార్మికులు

కాంపేటర్లకు మరమ్మతులు చేపట్టాలి



కాంపేటర్లకు త్వరగా మరమ్మతులు చేపట్టాలి. స్థలం సమస్య కారణంగా చెత్త దిగుమతికి గంటల తరబడి కార్మికులు శ్రమిస్తున్నారు. అధిక సమయం డంపింగ్ యార్డులో ఉంటున్న కారణంగా కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారు. వెంటనే అధికారులు ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి.

-కె.కష్ణవేణి, సిఐటియు నాయకురాలు

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

ప్రజాశక్తి-రాజోలు

జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాలలో భాగంగా బుధవారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో గల వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల్లో సైన్స్ షో పేరిట సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన లో వివిధ అంశాలపై సుమారు162 సైన్స్ ప్రాజెక్టుల ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో భూకంపం సంభవించి నప్పుడు తీసుకోవలసిన చర్యలు, మానవ అస్థిపంజరం నమూనా, కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ నమూనా, మానవ శరీరం, ఊపిరితిత్తుల నమూనా, పొల్యూషన్ కంట్రోల్, స్వచ్ఛభారత్, స్మార్ట్ విలేజ్, త్రీడి హాలో గ్రామ్ చిత్ర ప్రదర్శన, పవన విద్యుత్, పెన్సిల్ లెడ్‌తో విద్యుత్ బుల్బ్ నమూనా ఆకట్టుకున్నాయి. అలాగే సాంద్రత, ధ్వని శక్తి, అయస్కాంత బలం వంటి వివిధ సైన్స్ విషయాల నమూనాలను చిన్నారులు చక్కగా సజనాత్మక ఆలోచనలతో తయారు చేయడాన్ని పలువురు అభినందించారు. పర్యావరణ శాస్త్రం, నీటి సంరక్షణ, గ్లోబల్ వార్మింగ్, పునరుత్పాదక ఇంధన వనరులు మొదలైన వివిధ అంశాలపై సజనాత్మకంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ పివివి.వర ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ ప్రమేయం లేకుండా మానవ అభివృద్ధి ఏదీ లేదన్నారు. ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం కలుపుకోవాల్సిందేనని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వాటిని నూతన ఆవిష్కరణలవైపు మళ్లించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రయోగాలు చేస్తూనే ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద పాఠశాల్లో సైన్స్ ఎగ్జిబిషన్



విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు

దాళ్వాలో ఫాస్ఫేట్ వినియోగాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రైతులు దాళ్వా పంటలో ఫాస్ఫేట్ వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయ అధికారి తెలిపారు. కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ రైతులకు దాళ్వా పంటలో ఎరువులు మూడవ కోటా కింద ఫాస్ఫేట్ వేయకూడదని దానివల్ల ఇప్పుడు పిలకలు తొడిగి ఆ పిలకలు వెన్నులు వేయవన్నారు. .యూరియ, పొటాష్ మాత్రమే వాడడం ద్వారా పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చన్నారు. రబీ సీజన్లో వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీటి యాజమాన్యం గురించి తెలియజేశారు.కార్యక్రమంలో ఎడిఎ ఎ.జయరామలక్ష్మి, వ్యవసాయాధికారి బి.రవి, ఎంపి పి పంపన నాగమణి సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బత్తుల అప్పారావు, గ్రామ వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ అనుసూరి నాగేశ్వరావు రైతులు పాల్గొన్నారు.



కుందూరులో పొలంబడి కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఎపిఎం

మహిళల జీవనోపాధి మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

డ్వాక్రా మహిళలకు జీవనోపాధి మెరుగుదలతో పాటు ఆదాయబివృద్ధి, పౌష్ఠికాహారంతో మంచి ఆరోగ్య వంతమైన జీవనం పొందాలనే ఉద్దేశంతో చర్యలు చేపట్టామని ఎపిఎం ఎం.ధనరాజు అన్నారు. బుధవారం చెముడులంకలో వైఎస్ఆర్ క్రాంతి పథం ద్వారా పెరటి కోళ్ల పెంపకంపై సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పెరటి కోళ్ల యూనిట్ ఖరీదు రూ.3,500 అన్నారు. ఇందుకు 10 కోడి పెట్టలు, 5 కోడి పుంజులు మొత్తం 15 కోళ్లు, 10 కేజీ ల దాణా, కోళ్లు తీసుకుని వెళ్లే ప్లాస్టిక్ టబ్, ఐరన్ మెష్, ఫీడర్, డ్రింకర్ అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు దొండపాటి చంటి, మోటూరి సురేష్, సిసిలు సుబ్బారావు, భీమరాజు, విఒఎలు విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల 'గాలికుంటు' నివారణ టీకాలు



బెల్లంపూడిలో టీకాలు ప్రారంభిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

పి.గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ బండి మహాలక్ష్మి, బండి రమేష్ ప్రారంభించారు. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ విజయరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆదేశాలు మేరకు బెల్లంపూడిలో బుధవారం మొత్తం 210 పశువులకు,దూడలకు మరియు ఆవులకు గాలి కుంటు వ్యాధినివారణ టీకాలను సచివాలయాల పశు సంవర్ధక సహాయకులు పాడి పశువులు ఉన్న ప్రతి రైతు ఇంటికి వెళ్లి పశువులకు టీకాలు వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పాడి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేయిస్తుందన్నారు. **రామచంద్రపురం** ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో 120 పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశామని మండల పశు వైద్యాధికారి ఎస్.కృష్ణార్జున తెలిపారు. రామచంద్రపురం ఎడి ఒ.రామకృష్ణ ప్రారంభించిన ఈ పశు వైద్య శిబిరం ఈ నెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లోనూ పశువులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.



ద్రాక్షారామ పంచాయతీ పరిధిలో టీకాలు వేస్తున్న దృశ్యం

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. బుధవారం అంగరలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా రాజకీయాలకతీతంగా అర్హత ప్రామాణికంగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుండగా ఇప్పుడు గృహసారథులు, కన్వీనర్లు ద్వారా పథకాలు మరింత చేరువవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిమేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్, పుట్ట కిట్ట బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

పెరిగిన ధరలతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-మండపేట

దేశవ్యాప్తంగా ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు విమర్శించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి దుర్మార్గపాలన సాగిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రూ.500కి వంట గ్యాస్ సిలిండర్ అందిస్తుండగా మన రాష్ట్రంలో ప్రస్తుతం రూ.1000 ఉండగా మరో రూ.50 అదనంగా పెరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ లో జరిగిన ఎఐసిసి సమావేశంలో ప్రజలకు ఉపయోగపడే అనేక అంశాలపై కాంగ్రెస్ పార్టీ తీర్మానాలు చేసిందన్నారు. అంతేకాకుండా ఎఐసిసి సభ్యులుగా రెండోసారి ఎన్నిక య్యానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లి శ్రీనివాసరావు, వడ్డే నాగేశ్వరరావు, మగ్గం జాకబ్ రాజు, పిల్ల అప్పన్న, పంపన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడే విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రం పరిధిలోని 33/11కెవి మురమళ్ల, ఐ.పోలవరం సబ్ స్టేషన్ లో మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం గురువారం పలు ప్రాంతాల్లో సరఫరాను నిలిపేయనున్నట్లు అమలాపురం డివిజినల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకా రవికుమార్ బుధవారం తెలిపారు. జి.వేమవరం, ఐ.పోలవరం, గుత్తెనదీవి, టి.కొత్తపల్లి, ఎదుర్లంక, పాతఇంజరం, కేశనకుర్రు, తిళ్ళకుప్ప, జి.మూలపాలెం, గోగుల్లంక, మురమళ్ళ, కొమరగిరి, పశువులంక,గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

మొల్లమాంబ జయంతి ఆదేశాలపై హర్షం

ప్రజాశక్తి - అంబాజీపేట

కవయిత్రి మొల్ల మాంబ జయంతి ని అధికారికంగా నిర్వహించమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల కోఠి వారి అగ్రహారం సీతారామ శాలివాహన సంఘం బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ విషయమై ఆదేశాలు జారీ చేసిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శాలివాహనులకు 50 ఏళ్లకే పింఛను ఇవ్వాలని, ఎమ్ఎల్‌సి శాలి వాహనులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ర్యాలీ శ్రీనివాస్ వడయార్, ఆదుర్తి నారాయణ మూర్తి, చిరతపూడి హేమలత, ర్యాలీ భాస్కర్, మంతెన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ ఐపి.శెట్టి అభినందనలు తెలుపుతున్న ఉద్యోగులు

తహశీల్దార్‌గా శెట్టి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు తహశీల్దార్‌గా ఐపి.శెట్టి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం కలెక్టరేట్‌లో డిప్యూటి తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఆలమూరు తహశీల్దార్‌గా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇంఛార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జెడి.కిషోర్ బాబు కొత్తపేటకు పరిమితమయ్యారు. శెట్టి మాట్లాడుతూ సమస్యలు సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయనకు డిటి జానకి రాఘవ, విఆర్‌ఒ టి.అబ్బులు, రెవెన్యూ సిబ్బందితో పాటు పలువురు అభినందనలు తెలిపారు.




వ్యాపారులకు గొడుగులు ఇస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో రోడ్డు పక్కన వ్యాపా రాలు చేసుకునే వారికి బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ గొడుగులను పంపిణీ చేసింది. లయన్స్ క్లబ్‌కు చెందిన డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గుబ్బల రాంబాబు సౌజన్యంతో క్లబ్ అధ్యక్షుడు గుండు తాతరాజు, సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాతరాజు మాట్లాడుతూ ఎండలు మొదలైన నేపథ్యంలో చిరు వ్యాపారులకు నీడ కోసం ఈ గొడుగులు అందజేశామన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు కోనే వీర్రాజు, చెన్నా రాంబాబు, ఎల్‌వి నాగేంద్రబాబు, చక్కా రాంబాబు, ఎంవి.రమణరావు, రాజేష్, కురసాల వీరవెంకటసత్యనారాయణ, కెఎస్‌పి రావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

కొబ్బరి సంకరీకరణపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

కొబ్బరి సంకరీకరణపై మూడవ రోజైన బుధవారం ఎమాస్కులేషన్, బ్యాగింగ్ విధానం తదితర అంశాలపై శాస్త్రవేత్త ఎ.కిరీటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానం నందు అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన 20 మంది యువకులకు కొబ్బరి సంకీర్ణపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్‌బివి.చలపతిరావు, ఎంటమాలజీ శాస్త్రవేత్త వి.గోవర్ధనరావు, ప్లాంట్ పెథాలజీ శాస్త్రవేత్తలు బి.నీరజ, ఎ.కిరీటీ, హార్టీకల్చర్ శాస్త్రవేత్త వి.అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి దివ్య తిరుకల్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఈ నెల 3 నుంచి 7 వ తేదీ వరకూ మాకనపాలెం అనంత లక్ష్మి భూదేవి సమేత సత్యనారాయణ స్వామి 71 వ తిరు కళ్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వహక కమిటీ తెలిపారు. ఐదు రోజులు ఉదయం వ్రతాలు, అభిషేకాలు రాత్రి సమయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు వివిధ వాహనాలపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు.

నేటి నుంచి వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలు

కపిలేశ్వరపురం అంగరలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి ఈనెల 9వ తేదివరకు స్వామి వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కట్టా రామచంద్ర రావు తెలిపారు. బుధ వారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2న స్వామి వారిని పెళ్లి కుమారుడు, అమ్మవారిని పెండ్లి కుమార్తెలను చేయుట 3న స్వామివారి రథోత్సవం, పోలేరమ్మ గుడి వద్ద తీర్థ మహోత్సవం, సాయంత్రం స్వామి వారి కల్యాణం, 4 న నిత్య హోమాలు బలిహరణ, 5న స్వామివారికిచక్రస్నానం, వాహనాలు ఊరేగింపు, 6న స్వామివారి శ్రీ పుష్పార్చన, 7న అన్న సమారాధన నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకెళ్ళ ఎస్‌బిజె. రామలింగం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి కుడిపూడికి అభినందన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వైసిపి ఎమ్ఎల్‌సిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుడిపూడి సూర్యనారాయణను రాష్ట్ర కుర్నీ/కరికాల భక్త కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను సత్కరించారు.



కుడిపూడిని సన్మానిస్తున్న దృశ్యం

న్యాయం చేయాలని సిఎంకు వినతి

ప్రజాశక్తి-కొత్తపేట

ఎమ్ఎల్‌సి అభ్యర్థి ఎంపికలో గౌడ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్‌ప్రెసిడెంట ్మట్టవీరబాబుగౌడ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించి మీ అభ్యర్థనను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు అని వీరబాబు తెలిపారు

సిఎం జగన్‌ను కలిసిన ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి - మామిడికుదురు

పి.గన్నవరం ఎమ్ఎల్ఎ కొండేటి చిట్టిబాబు బుధవారం నిడదవోలు ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు కుమార్తె వివాహ వేడుకకు హాజరైన సిఎం జగన్‌ను కలసి పుష్ప గుచ్ఛం అందించారు. మామిడికుదురు మండలంలో లంక గ్రామాలైన పెద పట్నం లంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి, పెదపట్నం గ్రామాలకు సాగు నీరందించేందుకు ఎత్తిపోతల పథకంతో పాటు బి.దొడ్డవరం, పెద పట్నంలంక ఆర్‌అండ్‌బి రోడ్డు ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయా లని కోరారు. దీనిపై సిఎం సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఎ తెలిపారు.



సిఎం జగన్‌తో ఎమ్ఎల్ఎ చిట్టిబాబు

వీర జవాన్‌కు అభినందన సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురంలో వీర జవాన్ వర్ధమాన్ అభినందన సభ నిర్వహించారు. బుధవారం రామచంద్రపురం అబ్దుల్ కలామ్ సేవాసమితి అధ్యక్షులు అహ్మద్ ఆలీష ఆధ్వర్యంలో వర్ధమాన్ విజయ చరిత్రను స్తానికులకు, విద్యార్థులకు వివరించారు. స్థానిక బ్రాడీపేట లో జరిగిన ఈకార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అడ్వైజరీ బోర్డు మెంబర్ కంచుమర్తి బాబురావు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొట్టివాడ హరిబాబు , స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, మున్సిపల్ వర్కర్ నాగభూషణం అహ్మదున్నీసా తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మైనర్‌తో పెళ్లి...

వాట్సాప్‌లో తొలి రాత్రి ఫొటోలు పెట్టిన భర్త
రిమాండ్‌లో నిందితుడు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని మత్స్యకార గ్రామమైన బలుసుతిప్పలో మైనర్‌ను వివాహం చేసుకోవడమే కాకుండా, ఆమెతో గడిపిన తొలిరాత్రి ఏకాంత చిత్రలను వాట్సాప్ ద్వారా ప్రచారం చేసిన భర్తను పోలీసులు అరెస్టుచేశారు. కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు బలుసుతిప్పకు చెందిన మైనర్‌ను ఈ ఏడాది మల్లాడి వీరబాబు అనే యువకుడు ఫిబ్రవరి 8న వివాహం చేసుకున్నాడు. మొదటి రాత్రి ఆమెతో ఏకాంతంగా గడిపిన ఫొటోలను మొబైల్‌లో బంధించాడు. వాటిని వాట్సాప్ ద్వారా స్నేహితులకు పంపాడు. దీనిపై ఫిబ్రవరి 20న బాధితురాలి తల్లి కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ముమ్మిడివరం సిఐ ఎం.జానకిరామ్ విచారణ చేపట్టారు. ఫిబ్రవరి 28న నిందితుడు మల్లాడి వీరబాబు అరెస్ట్ చేసి బుధవారం ముమ్మిడివరం కోర్టులో హాజరు పరిచారు. వీరబాబుకు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు ఇరువురి తల్లిదండ్రులు, వివాహం చేసిన ఫాస్టర్, గ్రామ పెద్దల వివరాలు సేకరిస్తున్నారు. మైనర్‌కు వివాహం చేసిన ఘటనలో ఉన్న వారందరిపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

గంజాయి అమ్మతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని చెయ్యేరు పంచాయతీ పరిధిలో గంజాయి అమ్మడంతో పాటు తాగుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెయ్యేరులో మంగళవారం యువకులు గంజాయిని అమ్ముతున్న సమయంలో దాడి చేసి పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్పై తెలిపారు.

క్రైం బ్రాంచ్ పోలీసుల పేర టోకరా

ప్రజాశక్తి - పిఠాపురం

క్రైం బ్రాంచ్ పోలీసుల పేర రూ.50వేలకు టోకరా వేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు ... కె.వెంకటరమణ ఓ ప్రైవేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 14న చర్చ్ సెంటర్లో కాకినాడ వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా ముగ్గురు వ్యక్తులు వచ్చి క్రైం బ్రాంచ్ పోలీసులమని చెప్పారు. అతని వద్ద నుంచి రూ.15వేలు తీసుకెళ్లారు. అదేనెల 24న స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర బస్సు కోసం ఎదురు చూస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి క్రైం బ్రాంచ్ పోలీసులమని, ఎస్ఐ రమ్మంటున్నారంటూ చెప్పి బైకు ఎక్కించుకున్నారు. చిత్రాడ బ్రిడ్జి వద్దకు తీసుకువెళ్లారు. ఎస్ఐ లేరని చెప్పి రూ.35వేలు ఉన్నక్యాష్ బ్యాగ్‌ను తీసుకొని మోటార్ సైకిల్‌పై వెళ్లిపోయారు. అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణ పరిధిలో స్థానిక న్యూ బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం బుధవారం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన వృద్ధురాలు సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయసు, చామన చాయ రంగు, ఐదున్నర అడుగులు ఎత్తు ఉంటుందని ఆమెను గుర్తుపట్టిన వారు యానాం పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్ఐ శేరు నూకరాజు కోరారు.

ఐసిడిఎస్‌లో బదిలీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగోన్నతులు పొందారు. కరప, కాకినాడ గ్రామీణంలను కాకినాడ రూరల్ ప్రాజెక్టుగా, తుని అర్బన్, రూరల్‌ను తుని ప్రాజెక్టుగా, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి కలిపి జగ్గంపేట ప్రాజెక్టులుగా నూతనంగా ఏర్పాటు చేశారు. తుని రూరల్ సిడిపిఒ రమణ కాకినాడ రూరల్ ప్రాజెక్టు సిడిపిఒగా, జగ్గంపేట సిడిపిఒగా ఎం.పూర్ణిమ, సామర్లకోట రూరల్ సూపర్‌వైజర్ గ్రేడ్-1గా పనిచేసిన వై.లక్ష్మిని కాకినాడ పీడీ కార్యాలయంలో నోడల్ అధికారిగా నియమించారు. సామర్లకోట రూరల్ సూపర్‌వైజర్ ఎ.జ్యోతిని పెద్దాపురం ఎసిడిపిఒగా, సామర్లకోట అర్బన్ సిపిడిపిఒ జి.ఉషను పెద్దాపురం సిడిపిఒగా, తుని అర్బన్ సూపర్‌వైజర్ ఎం.నిహారికను తుని ప్రాజెక్టు ఎసిడిపిఇఒగా, తుని అర్బన్ సూపర్‌వైజర్ గ్రేడ్-1గా చేస్తున్న ఆర్‌విఎస్.లక్ష్మిని తాడేపల్లిగూడెం ఎసిడిపిఒగా నియమించారు. వీరందరు బుధవారం బాధ్యతలు చేపట్టినట్లు పీడీ కొండా ప్రవీణ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వడ్లమూరు గ్రామ శివారులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఒ కరక హిమమహేశ్వరి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు పెట్టే పోషకాహారాన్ని, పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి నాయకులు కంటే వీరరాఘవరావు తదితరులున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు

వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతిబాయ్ మరణానికి కారణమైన నిందితుడు సైఫ్‌ని కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద బుధవారం కొవ్వొత్తులతో నిరసన, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి తులసి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా, యుటిఎఫ్ నాయకులు అనిత మాట్లాడారు. తన తోటి విద్యార్థి, సీనియర్ ర్యాగింగ్‌కు, వేధింపులను తాళలేక గిరిజన యువతి ప్రీతి ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ర్యాగింగ్‌పై ప్రిన్సిపల్, హెచ్ఒడికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వారి నిర్లక్ష్యమే ప్రీతి మృతికి కారణమైందన్నారు. ఆమె మృతికి సైఫ్ మాత్రమే కారణం కాదని, కాలేజీ యాజమాన్యం కూడా కారణమన్నారు. ఆడపిల్లలుగా అనేక అవాంతరాలను, వివక్షతలను దాటుకొని ఉన్నతస్థాయికి ఎదగడానికి కృషి చేస్తుంటే ఇలాంటి ఘటనలు వారిని మరింత వెనక్కి నెట్టేలా చేస్తున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, ర్యాగింగ్ భూతాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాంబాబు, నిశ్చల్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు సావిత్రి, సుధ, సిఐటియు నాయకులు పూర్ణిమరాజ్, కెవిపిఎస్ నాయకులు రూపస్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు

ఘనంగా ఆదిరెడ్డి దంపతుల షష్టి పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మాజీ ఎంఎల్‌సి, టిడిపి సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మల షష్టి పూర్తి బుధవారం ఘనంగా జరిగింది. ఆదిరెడ్డి అప్పారావు, వీర రాఘవమ్మలకు 60 ఏళ్లు నిండిన సందర్భంగా తిలక్ రోడ్డులోని వారి నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని, వారి కుమారుడు ఆదిరెడ్డి జయేష్‌నాయుడు పాల్గొన్నారు.



షష్టి పూర్తిలో పూజలు నిర్వహిస్తున్న ఆదిరెడ్డి అప్పారావు, వీరరాఘవమ్మ

వేతన బకాయిలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



వినతిపత్రం అందిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

పంచాయితీ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని, నాగాల పేరుతో జీతంలో కోతలు అపాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి జగదాంబకి ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మాట్లాడారు. ఐదు నెలలుగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్మికులతో పారిశుధ్యేతర పనులు చేయిస్తున్నారని, ఏదోకారణం చూపి నాగాల పేరుతో జీతంలో కోత పెడుతున్నారని తెలిపారు. బ్యాంకు అకౌంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలున్నా గ్రామస్థాయిలో అమలు కావట్లేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని పంచాయతీల్లో గుమస్తాలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు కార్మికులను తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. రంగంపేట మండలం వడిశలేరులో కార్మికులను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, జీతాలు అడిగితే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఒ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పోతురాజు, నారాయడు, కొండియ్య, సూర్యారావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని రెండు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కొవ్వూరు డివిజన్ పరిధిలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎమ్‌కె.మీనా వెలగపూడి నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ,



కొవ్వూరు డివిజన్ పరిధిలో 242 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. 107 మంది పురుషులు, 135 మంది మహిళలు, ముగ్గురు ఎంఎల్ఎలు ఉన్నారన్నారు. ఓటింగ్‌కు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కొవ్వూరు ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు మాధవీలత వివరించారు. స్థానిక సంస్థలకు చెందిన కొవ్వూరు మునిసిపాలిటీలో 23 మంది, నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో 28 మంది, జడ్‌పిటిసి 9 మంది, ఎంపిటిసి సభ్యులు 179 మంది ఉన్నారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

రౌతులపూడిలో వాహన తనిఖీలు

రౌతులపూడి : రౌతులపూడిలో ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించినా, పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం : ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసినప్పుడు కొనుగోలుదారులు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక క్రిష్టియన్ పేటలోని 12,13 వార్డుల సచివాలయంలో వినియోగదారుల చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎస్ఎ మార్కు, బంగారు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు హాల్ మార్క్ చూసి కొనుగోలు చేయాలన్నారు. మోసానికి గురైనట్లు తెలిసిన వెంటనే జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సదస్సులో సచివాలయం సెక్రటరీ ఎల్.సౌజన్య, సిబ్బంది వి.సత్తిబాబు, రత్నకుమారి, ఎం.వర లక్ష్మి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు, సభ్యులు కెవివి.లక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.



కలువపువ్వు సెంటర్‌లో నిలిచిపోయిన ట్రాఫిక్

మండపేటలో ట్రాఫిక్ ఇక్కట్లు

మండపేట : నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని కలువపువ్వు సెంటర్లో తరచూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుండడంతో పాదచారులు, ప్రయాణికులు తీబ్బందులు పడుతున్నారు. సుమారు 40 గ్రామాలకు కేంద్రంగా ఉన్న మండపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికీ జఠిలమవుతుంది. బైపాస్ రోడ్డు నుంచి వెళ్లాల్సిన భారీ వాహనాలు పట్టణం మీదుగా వెళ్లడం, కపిలేశ్వరపురం రోడ్డు, రాజరత్న సెంటర్లలలో వ్యాపారులు రోడ్డు మార్జిన్ వరకు విస్తరించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఆటోల నిలుపుదలతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. స్థానిక మున్సిపల్ రోడ్డులో ఒకవైపు భవన నిర్మాణ పనులకు ఉపయోగించే ఇసుక రోడ్డు మీద వేయడంతో పాటు మరొకవైపు లారీల్లో ఇనుము తదితర సామగ్రి లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్న నేపథ్యంలో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక కారణంగా జారిపడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ తదితరులు

డిస్నీ స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని జెఎన్ రోడ్‌లో గల డిస్నీ స్కూల్స్ వారు సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని బుధవారం స్వరూప్ నగర్‌లోని ఈట్ అండ్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించారు. స్కూల్ పిల్లలు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మార్గాని భరత్‌రామ్, రుడా చైర్మన్ షర్మిలరెడ్డి హాజరయ్యారు. ఎక్స్‌పోను తిలకించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లాలో సృజనాత్మకతను మరింత పెంచుతాయన్నారు. డిస్నీ స్కూల్ కరస్పాండెంట్ షేక్ సాహిలా మాట్లాడుతూ స్కూల్ టీచర్లు, పిల్లలు, వారి తల్లితండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రానున్న రోజులో సైన్స్ అండ్ టెక్నాలజీపై విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు అడపా శ్రీహరి, దాసి వెంకట్రావు, ఎమ్‌డి అమీర్‌పాషా, ఎన్‌వి.శ్రీనివాస్, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ ఇబాదుల్లా, ఎమ్‌డి.అక్రమ్, ఎంహెచ్ఒ వినూత్న, ఐఐసి స్పెషలిస్టులు అన్నమయ్య, సైదా తబసుమ్మ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

పెరవలి : కాకరపర్రులోని ఎస్‌విఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం చైల్డ్ రైట్స్ కమిషనర్ ఎ.రాజేంద్రప్రసాద్, ఉమెన్ కమిషనర్ బి.వినీత బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు భోజనం సక్రమంగా అందుతోందా లేదా అడిగి తెలుసుకున్నారు అనంతరం తయారుచేసిన భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సిహెచ్‌ఎన్‌వి.రెడ్డి, సుందర్ జేమ్స్, సుబ్బారావు, మూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవింద్ సేవలు వెలకట్టలేనివి

కడియం : కడియం గ్రామానికి చెందిన వనుం గోవింద్ సేవలు వెలకట్టలేనివని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ గిరిజాల వెంకటస్వామి నాయుడు అన్నారు. ఇటీవల మతి చెందిన గోవింద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవింద్ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎంతోమంది యువతకు మార్గదర్శి అయ్యాడని కొనియాడారు. గ్రామంలో అందరితో ఆప్యాయతతో పలకరించేవాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనుం సూరిబాబు , గంధం వెంకన్న , ఎస్.వీర నాగు , పసల రమణ , తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు పోరాటం

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికు సంక్షేమ బోర్డును పునరుద్ధరించేవరకూ ఎఐటియుసి ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు అన్నారు. బుధవారం తాడితోటలోని తాపీ వర్కర్స్ యూనియన్ భవనంలో పిఎస్ నారాయణ అధ్యక్షతన జరిగిన పెద్దాపురం డివిజన్ ఎటియుసి మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తొలుత ఎఐటియుసి జెండాను తాటిపాక మధు ఆవిష్కరించారు. అనంతరం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న సెస్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికే వినియోగించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యంతో పాటు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా బి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎం.భాస్కరరావు, కె.కిషోర్, జి.బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా పి.సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

యానాం వార్తలు



కార్మికులతో సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

యానాం నియోజకవర్గ పరిధిలో అడవి పోలం గ్రామంలో ఉన్న రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన లేకుంటే సమ్మెకు దిగుతామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి ఆయన బుధవారం యానాంలోని లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను కలిశారు. కార్మికుల సమస్యలను వివరించారు. దీనికి ఆయన స్పందించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు యాజమాన్యంతో సమావేశం నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపుతామని లేబర్ ఇన్‌స్పెక్టర్ తెలిపినట్లు దుర్గాప్రసాద్ చెప్పారు. కార్మికుల శ్రమను గుర్తించి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. డిమాండ్లను నెరవేర్చకుంటే కార్మికులందరూ సమ్మెకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మట్టా ప్రసాద్, మధుబాబు, సత్యనారాయణ, రాజశేఖర్, సుబ్బరాజు, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.



ఎంఎల్ఎ అశోక్, మల్లాడి వాగ్వాదం

పింఛన్ల పంపిణీలో ఉద్రిక్తత

ఎంఎల్ఎ అశోక్, మల్లాడి వాగ్వాదం

ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తా : ఎంఎల్ఎ గొల్లపల్లి

పుదుచ్చేరి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వద్ధాప్య, వితంతు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. తాను చేసిన నిరాహారదీక్షా ఫలితంగా ప్రభుత్వం 550 మందికి వధాప్య, వితంతు పింఛన్లను మంజూరు చేసిందని, ఎంఎల్ఎ హోదాలో పింఛన్లు పంపిణీ తానే చేయాల్సి ఉందని, ప్రొటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా ఈ కార్యక్రమానికి మల్లాడి కృష్ణారావు ఎందుకు వచ్చారని ఎంఎల్ఎ అశోక్ ప్రశ్నించడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడే ఉన్న ఆర్ఎఒ మునిస్వామి ఇద్దరికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రోటోకాల్‌కు విరుద్ధంగా సమావేశానికి వచ్చినప్పటికీ తాను మల్లాడిని గౌరవించానని, పంపిణీ జరుగుతున్న సమయంలో లబ్ధిదారులు తన వద్దకు వచ్చి పింఛనుపత్రం స్వీకరిస్తుంటే మల్లాడి అడ్డుకుని తనవద్దకే లబ్ధిదారులను పంపాలని అనడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై పుదుచ్చేరి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఎంఎల్ఎ అశోక్ తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రెయ్యా శ్రీనివాస్, ఎస్‌పి రఘునాయగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూర్ధుమాత మహోత్సవం

కేంద్రపాలిత ప్రాంతమైన యానాం రోమన్ కేథలిక్ చర్చ్‌లో లూర్ధుమాత యాత్ర మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిఫాదర్ మరియాదాస్ మాట్లాడుతూ ఈ ఉత్సవానికి క్రైస్తవులే కాకుండా కుల మతాలకతీతంగా ప్రజలందరూ వచ్చి ప్రార్థనలు చేసి కొవ్వొత్తులు వెలిగిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై లూర్ధుమాతను ప్రతిష్టించి రాత్రి 8 గంటలకు ఊరేగించారు.

విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

ప్రతీ విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సమగ్ర శిక్ష సిఎంఒ చామంతి నాగేశ్వరరావు అన్నారు. తాళ్లరేవులోని పలు పాఠశాలలను ఆయన బుధవారం సందర్శించారు. తాళ్లరేవు మండలంలో జై భీమ్ పేట ప్రాథమిక పాఠశాలలో ఫిజియోథెరపీ క్యాంపును ఆయన పరిశీలించారు. పి.మల్లవరం హై స్కూల్‌ను సందర్శించి వర్క్ బుక్స్, నోట్స్, ఎండిఎం, జెవికె ఐటమ్స్, టీచర్ డైరీ లెసన్ ప్లాన్స్, పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు.